

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం


RNI No:/2023/87888

పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 179 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ మంగళవారం 01- 10 - 2024 వెల - 2

Digital Edition



L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్,
అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.
(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)
పూర్తి వివరములకు:
85200 10739, 85200 23866
జె.లక్ష్మీకాంత రెడ్డి, చైర్మన్

# రైతన్నకు అండగా..

## జిల్లాలో భారీ వర్షాలు, వరదలకు 7,802 ఎకరాల్లో పంట నష్టం

## వరికి ఎకరానికి రూ. 10 వేలు.. మినుముకు ఎకరానికి రూ. 6వేలు

## 15 రోజుల్లోనే ఎన్యూమరేషన్ పూర్తి.. బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ

**ఏలూరుసిటీ, సెప్టెంబరు 30 ( రిపబ్లిక్ న్యూస్) :** జిల్లాలో ఈ ఏడాది సార్వాలో తరచూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ఈ సారి జిల్లాలో సార్వా సాగులో వరి నారుమళ్లు వేసిన దగ్గర నుంచి ఏదో ఒక రూపంలో వర్షాలు భారీగానే కురుస్తున్నాయి. ఒక్క ఆగస్టు మినహా మిగిలిన జూన్, జూలై, సెప్టెంబరు నెలల్లో

2లో

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 30 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాలూకాలోని అన్ని మండలాలు ప్రతి ఒక ఇంటికి వెళ్లి వందరోజుల పరిపాలనలో భాగంగా మనం ఏమి అభివృద్ధి చేశాము అన్న విషయాలు ప్రజలకు తెలియజేయడం జరిగింది తాలూకాలోని చాలా వరకు మిగిలి ఉన్న అభివృద్ధి పనుల గురించి ప్రజలు నా దృష్టికి తీసుకురావడం జరిగింది.

2లో

## ఆ పాటను ఎవరూ మరిచిపోలేరు.. మిథున్‌కు అభినందనలు



**అమరావతి, సెప్టెంబర్ 30 ( రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ నటులు, రాజ్యసభ సభ్యులు మిథున్ చక్రవర్తికి "దాదాసాహెబ్ ఫాల్కే" పురస్కారం వరించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం ప్రదానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషాన్ని కలిగించిందన్నారు. మిథున్ చక్రవర్తికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. హిందీ, బెంగాలీ చిత్ర పరిశ్రమలో మిథున్ చక్రవర్తి తనదైన ముద్ర వేశారన్నారు. 80వ దశకంలో దేశవ్యాప్తంగా యువతపై ఆయన ప్రభావం ఉందన్నారు. 'డిస్కో డ్యాన్సర్' చిత్రం ద్వారా ఆయన నృత్య శైలులు ఉర్రూతలూగించాయని గుర్తుచేశారు.

2లో

## హైడ్రా కంటే దూకుడుగా వ్యవసాయ శాఖ

రిపబ్లిక్ ఎఫెక్ట్..





### దుర్గాభవాని ఎరువులు, పురుగుమందుల దుకాణంలో మూకుమ్మడి సోదాలు.

### సుమారు 12.74 లక్షల విలువ గల ఫర్టిలైజర్ సీజ్ .

### నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని వ్యవసాయ అధికారులు ఆదేశాలు .

### రైతులకు ఇబ్బందులు కలిగిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం - జిల్లా వ్యవసాయ అధికారి .



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 30 , (రిపబ్లిక్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా చెరువులు, భూములు, కుంటలు కబ్జా చేసిన అక్రమార్కులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న హైడ్రా కంటే దూకుడుగా నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారులు పనిచేస్తున్నారు. రసాయనిక ఎరువులు,అనుమతులు లేని పురుగుమందులు విక్రయిస్తున్న ఎరువులు, పురుగుమందుల దుకాణదారులపై ముకుమ్మడి దాడులు నిర్వహించి సోదాలు చేశారు.ఇందుకు నిదర్శనం రిపబ్లిక్ దినపత్రికలో రైతుల నడ్డి విరుస్తున్న దుర్గ భవాని? అనే శీర్షికతో సోమవారం ప్రచురితమైన కథనానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. అలాగే నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు వెంటనే ఇదే రోజు సాయంత్రం జిల్లా వ్యవసాయ అధికారి

4లో

## జోరుగా ఇసుక అక్రమ రవాణా

### కూటమి ప్రభుత్వంలోనూ రెచ్చిపోతున్న వైసీపీ నేతలు

### పాలేరు పరీవాహక ప్రాంతంలో విచ్చలవిడిగా తవ్వకాలు

### ఇతర ప్రాంతాలకు తరలించి అమ్మకం

### కలిసొచ్చిన పాత పరిచయాలు



**జరుగుమల్లి (కొండపి), సెప్టెంబరు 30 ( రిపబ్లిక్ న్యూస్):** : ప్రభుత్వం మారినా ఇసుక అక్రమ రవాణాకు మాత్రం అడ్డుకట్ట పడలేదు. గత వైసీపీ హయాంలో ఇసుకను దోచుకున్న వారే ఇప్పుడూ దందా సాగిస్తున్నారు. పాలేరు పరివాహక ప్రాంతంలో విచ్చలవిడిగా తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకొంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక బంగారమైంది. ఆపార్టీ నాయకులు నదులు, వాగుల్లో ఇసుక అక్రమ తవ్వకాలు చేసి రవాణాను జోరుగా సాగించారు. అత్యధిక ధరకు

-మిగతా 2లో

## 'శభాష్ తెలంగాణ'

## మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ తెలంగాణను ప్రశంసించారు. నాలుగేళ్ల నుంచి మొక్కలు నాటుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కె.ఎన్ రాజశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'ఎక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగం కావాలన్నారు.

ప్రతీనెల చివరి ఆదివారంలో నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ తెలంగాణపై ప్రశంసల వర్షం కురిపించారు. లక్ష్యాన్ని మించి మొక్కలు నాటినందుకు హర్షం వ్యక్తం చేశారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో మొక్కలు నాటారని పేర్కొంటూ అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కె.ఎన్ రాజశేఖర్‌ను గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. " మన దేశంలో మొదలైన మొక్కలు నాటే ఉద్యమాలకు అనేక స్ఫూర్తిదాయక ఉదాహణలు ఉన్నాయి. అందులో ఓ ఉదాహణ తెలంగాణకు చెందిన కె.ఎన్ రాజశేఖర్. చెట్లను నాటాలనే అతని నిబద్ధత నిజంగా గుర్తించదగినది. నాలుగేళ్ల క్రితం ప్రతిరోజూ ఓ మొక్క నాటాలనే మిషన్‌ను ఆయన ప్రారంభించారు.

2లో

## ఏపీ సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు..

### కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ ( రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో పోల్చి మరీ విమర్శలు గుప్పించారు.

2లో


## దసరా మహోత్సవాలకు మంత్రి ఫరూక్ ను ఆహ్వానించిన శ్రీశైల దేవస్థానం సిబ్బంది



**నంద్యాల సెప్టెంబర్ 30 ( రిపబ్లిక్ న్యూస్):** అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరుగు దసరా మహోత్సవములకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్ నీ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నీ, శ్రీశైల దేవస్థానం సూపర్నెంట్ ఉమేష్ , వేద పండితులు మధు శంకర్ , పవన్ శర్మ , శ్రీనివాస్ , సుబ్బారెడ్డి ఆహ్వానించడం జరిగింది

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దసరా మహోత్సవాలకు శ్రీశైలం దేవస్థానం వారు ఆహ్వానించడం చాలా సంతోషకరమైన విషయం అని హిందువులకు అతి పెద్ద పండుగలలో ఒకటి దసరా పండుగని అందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారని అందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు .

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వంగా కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...



తాలూకాలోని అన్ని మండలాల్లో గత ప్రభుత్వంలో ఎటువంటి డెవలప్మెంట్ లేదని రోడ్లు డ్రైనేజీలు త్రాగునీటి సమస్య సొంత ఇళ్ళు లేని వారు ఇలా చెప్పుకుంటూ పోతే ఆళ్లగడ్డ ఎటు వంటి డెవలప్మెంట్ లేదని మన ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారము ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి సమస్యలు చెప్పడం జరిగింది.వెంటనే స్పందించిన సీఎం నారా చంద్రబాబునాయుడు గారు ఆళ్లగడ్డ కు ఎటువంటి డెవలప్మెంట్ కావాలన్నా ప్రతి ఒకటి నేను చేసి పెడతాను అని ప్రజలందరూ సంతోషంగా ఉండటమే ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఈరోజు ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి నాకు ఏమి చెప్పారో ప్రతి ఒక్కటి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి చెప్పడం జరిగింది.చెప్పిన వెంటనే ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి స్పందించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## ఏపీ సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు..


పెన్షన్లపై ఏపీ సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, ఎన్నికల హామీ మేరకు వారంలోనే చంద్రబాబు పెన్షన్లు పెంచారని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే పెన్షన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వృద్ధులను మోసం చేశాడని కేటీఆర్ మండిపడ్డారు. ఇక హైడ్రా విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని కేటీఆర్ చెప్పారు.

కొండగల్‌లో సర్వే నంబర్ 1138లో రేవంత్ ఇల్లు చెరువులో ఉందని ఆయన ఆరోపించారు. మెదట రేవంత్, ఆయన సోదరుడి ఇళ్లు కూల్చాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియాకు ముఖ్యమంత్రి ముఖం చాటేశాడని, హైడ్రాతో ప్రజల్లో వ్యతిరేకత రావటంతోనే సీఎం రేవంత్ మాట్లాడటం లేదని కేటీఆర్ విమర్శించారు.

**మంత్రులపై కేటీఆర్ ఫైర్**

"సీఎం, మంత్రులు అధికారుల వెనుక దాక్కుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు హైడ్రాపై ఎందుకు మాట్లాడటం లేదు?. చదువుకున్న వాడు, సంస్కారవంతుడన్న గౌరవం శ్రీధర్ బాబుపై ఉండేది. తన మాటలతో మంత్రి శ్రీధర్ బాబు గౌరవం పోగొట్టుకుంటున్నాడు. ఓటుకు నోటు కేసు వాళ్లతో కూర్చుని శ్రీధర్ బాబు కూడా చెడిపోయాడు. అసలైన అరాచక శక్తి పక్కన కుర్చీలోనే శ్రీధర్ బాబు కూర్చుకుంటున్నాడు. మూసీ నది సుందరీకరణకు అస్సలు డీపీఆర్ కూడా లేదు. హైడ్రాతో హైదరాబాద్ నుంచి ఆదాయం తగ్గింది. ఎంఐఎం ముందుకు రాకున్నా.. పాతబస్తీ ప్రజల తరుపున బీఆర్ఎస్ పోరాడుతోంది. మంత్రులు, కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలోకి వచ్చి మాట్లాడితే ప్రజలు తరిమి కొడతారు. బండి సంజయ్ సహా.. బీజేపీ నేతలు రేవంత్ రెడ్డి భజన చేస్తున్నారు, రేవంత్ ఏం చేసినా.. బీజేపీ ఎంపీలు ఆయన భజన చేయటం దౌర్భాగ్యం. మూసీ నది సుందరీకరణ పేరుతో రానున్న ఎన్నికలను పూర్తి చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది" అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో మంత్రులపై విమర్శలు గుప్పించారు.

## ఖైదీలను ప్రవర్తన మార్చేది సబ్ జైల్ సూపరిండెంట్లు మాత్రమే రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం



**నందికొట్కూరు, సెప్టెంబర్30, (రిపబ్లిక్ న్యూస్) :** నేరం చేసి శిక్ష అనుభవించే ఖైదీల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేది జైళ్ళ శాఖ అధికారులేనని, నందికొట్కూరు సబ్ జైల్ సూపరిండెంట్ గా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందుతున్న మల్లయ్య తన 40 ఏళ్ళ సర్వీసులో బాధ్యతగా పనిచేసి ముందస్తుగానే (వి ఆర్ ఎస్) పదవీవిరమణ పొందటం అభినందనీయమని నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం అన్నారు. సోమవారం పట్టణంలోని సాపురి ఫంక్షన్ హాల్ లో సబ్ జైల్ సూపరిండెంట్ మల్లయ్య పదవీవిరమణ కార్యక్రమాన్ని సబ్ జైల్ సిబ్బంది, ఉన్నతాధికారులు , కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. పదవీవిరమణ అనంతరం ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# రైతన్నకు అండగా..

జిల్లాలో సాధారణానికి మించి వర్షపాతం నమోదైంది.

అయితే పంట నష్టపోయినా నష్ట పరిహారం గతంలో ఎన్నడూ లేని విధం గా కేవలం 15 రోజుల్లోనే అందడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చిం ది. ఇటీవల వచ్చిన బుడమేరు , కొల్లేరు వరదలు, భారీ వర్షాలకు జిల్లాలో రైతులు భారీగా పంట నష్టపోయారు. సాధారణంగా ఏ ప్రకృతి విపత్తు వచ్చినా పంట నష్టపరిహారం ఇవ్వడానికి చాలా కాలం పట్టేది. ఎందుకంటే ఎన్యూమరేషన్ ప్రక్రియ దాదాపు నెల రోజులు పైగా పట్టేది. ఇక పంట నష్ట పరిహారం అందించడంలోను జాప్యం ఉండేది. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగింది. కాని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఒక పక్క వర్షాలు ఇంకా కురుస్తున్నా పంటనష్టానికి సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసింది.

**7802.1 ఎకరాల్లో పంట నష్టం**

భారీ వర్షాల కారణంగా జిల్లాలో ప్రధానంగా ముదినేపల్లి, పెదపాడు, ఆగిరిపల్లి, చాట్రాయి. నూజివీడు, ఏలూరు మండలాలతో పాటు జిల్లాలోని మొత్తం 18 మండలాల్లో వివిధ పంటలు నీటిలో కొన్ని రోజుల ముంపునకు గురయ్యాయి. జిల్లాలో భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సార్వా సాగులో వరి పంటతో పాటు, మినుము, పెసలు, వేరుశనగ, మొక్కజొన్న, పత్తి, చెరకు పంటలకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరి, మినుము పంటకు భారీగా నష్టం జరిగింది. ఈ పంటనష్టాలను అంచనా వేయడంలో అధికారుల కృషి ప్రశంసనీయం. కేవలం 15 రోజులలోనే ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలోని 5,917 మంది రైతులు ఈ పంట నష్టపోయారని నివేదించారు. జిల్లాల నుంచి వచ్చిన పంట నష్టం నివేదికలను పరిశీలించిన వెంటనే పంట నష్ట పరిహారం సొమ్ములు రైతుల బ్యాంకు ఖాతా లకు నమోదు చేయడం ఒక రికార్డుగా భావిస్తున్నారు. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పంట నష్ట పరిహారం సొమ్ములు సకాలంలో రైతులకు అందడం వల్ల వారికి ప్రయోజనకరంగా ఉండడంతో పాటు సాగుకు కావాల్సిన పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఏర్పడింది.

**రూ. 7.11 కోట్లు నష్ట పరిహారం**

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలవల్ల నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరిహారం సొమ్ములను విడుదల చేసింది. జిల్లాకు సంబంధించి 18 మండలాల్లోని 5,917 మంది రైతులు 7,802.1 ఎకరాల్లో పంట నష్టపోగా వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ. 7.11 కోట్లు నష్టపరిహారం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధ నల ప్రకారం 33 శాతం కన్నా మించి పంట నష్టపోవడం జరిగితేనే పంట నష్ట పరిహారం ఇవ్వడం జరుగు తుంది. ఆ విధంగానే జిల్లాలో పంటనష్టపోయిన రైతులకు సంబంధించి వరి పంటకు ఎకరానికి రూ.10 వేలు , మినుము పంటకు రూ.6వేలు నష్టపరిహారంగా అందజేశారు.

## ఆ పాటను ఎవరూ మరిచిపోలేరు.. మిథున్‌కు అభినందనలు

"ఐ యామ్ ఏ డిస్కో డ్యాన్సర్..." అనే పాటను ఎవరూ మరచిపోలేరన్నారు. హిందీ చిత్రసీమలో అమితాబ్ బచ్చన్ తరవాత అంత క్రేజ్ దక్కించుకున్న కథానాయకుడు మిథున్ చక్రవర్తి అని అన్నారు.

"నేను నటించిన 'గోపాల గోపాల' సినిమాలో లీలాధర్ స్వామిగా కీలక పాత్ర పోషించారు. విద్యార్థి దశలో వామపక్ష భావజాలం కలిగిన ఆయన తరవాతి కాలంలో టీఎంసీ, అటు పిమ్మట బీజేపీలో చేరారు. దశాబ్ద కాలంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకోనున్న మిథున్ చక్రవర్తికి భగవంతుడు సంపూర్ణ సంతోషాన్ని, ఆయురారోగ్యాలను ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను" అని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

కాగా.. సినీరంగానికి సంబంధించి అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డ్‌గా భావించే "దాదా సాహెబ్ ఫాల్కే" అవార్డ్ బాలీవుడ్ విలక్షణ నటుడు, లెజండరీ యాక్టర్ మిథున్ చక్రవర్తిని వరించిన విషయం తెలిసిందే. ఆయన ఈ అవార్డుకు ఎంపికైనట్లుగా సోమవారం నాడు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారికంగా పేర్కొంది. 1950లో కోల్‌కతాలో జన్మించిన మిథున్ చక్రవర్తి.. 1976లో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 1976లో "మృగాయ" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఆయన.. తొలి చిత్రంతోనే ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు అందుకున్నారు.

హిందీ, బెంగాలీ, కన్నడ, తెలుగు, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లోనూ నటించి మెప్పించారు మిథున్ చక్రవర్తి. 1989లో మిథున్ చక్రవర్తి 19 సినిమాలు రిలీజ్ అయ్యాయి. హీరోగానే కాకుండా సహాయనటుడిగా, విలన్‌గా కూడా ఆయన ఎంతో మంది స్టార్ హీరోల చిత్రాల్లో నటించారు. తెలుగు చిత్రం "గోపాల గోపాల" చిత్రంలో నటించి తెలుగువారికి సుపరిచితమయ్యారు.

ఈ ఏడాది ఆరంభంలో మిథున్ చక్రవర్తి "పద్మభూషణ్" అవార్డును కూడా అందుకున్నారు. అక్టోబర్ 8న జరగనున్న జాతీయ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని మిథున్ చక్రవర్తి అందుకోనున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన మిథున్ చక్రవర్తికి ప్రస్తుతం శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## జోరుగా ఇకసు అక్రమ రవాణా

అమ్ముకొని రూ.లక్షలు ఆర్జించారు. దీంతో భవన నిర్మాణదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. కొందరు పనులను నిలిపివేశారు.

దీంతో కూలీలకు కూడా ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడింది.

ఈనేపథ్యంలో కొద్దినెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం భవన నిర్మాణదారులకు ఇసుక కష్టాల నుంచి విముక్తి కల్పించడంతోపాటు కూలీలకు పనులు కల్పించాలన్న ఉద్దేశంతో ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించింది. దీంతో ఇసుక కష్టాలు తీరతాయని అందరూ ఆశించారు.

**'ఉచితం'లోనూ అనుచితం**

ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని రూపొందించింది. అవసరమైన వారు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకొని నదుల నుంచి ఇసుకను ఉచితంగా పొందే అవకాశాన్ని కల్పించింది. అయితే జిల్లాలో నదులు లేకపోవడంతో నెల్లూరు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. స్థానిక అవసరాలకు ఎక్కడికక్కడ ఉన్న వనరుల నుంచి సమీప గ్రామాల ప్రజలు ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను తీసుకెళ్లేందుకు అధికారులు అవకాశం ఇస్తున్నారు. అయితే ఎక్కడా ట్రాక్టర్‌లు, లారీల్లో ఇసుకను రవాణా చేసేందుకు వీలు లేదు. దీన్ని ఆసరా చేసుకొని మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు తిరిగి ఇసుక అక్రమ వ్యాపారాన్ని ముమ్మరం చేశారు. కొన్నిచోట్ల టీడీపీ నాయకులు కూడా దీన్ని సాగించేందుకు సిద్ధమవుతున్నా వారిని బెదిరిస్తున్నారు. గతం నుంచి అధికారులతో ఉన్న పరిచయాలతో టీడీపీ నాయకులను కట్టడి చేసి వైసీపీ వారే దందా సాగిస్తున్నారు. అక్కడక్కడా ఒకరిద్దరు టీడీపీ నాయకులు వైసీపీ నేతలను ఎదుర్కొని ఇసుక అక్రమ వ్యాపారంలోకి దిగుతున్నారు.

**జరుగుమల్లి కేంద్రంగా జోరుగా వ్యాపారం**

ప్రధానంగా జరుగుమల్లిలో గ్రామ ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. చింతలపాలెం, చిర్రికూరపాడు, చతుకుపాడు, కామేపల్లి, పైడిపాడు, బిట్రగుంట గ్రామాల నుంచి ఇసుక అక్రమ తరలింపు జరుగుతోంది. కొండపి, సింగరాయకొండ, టంగుటూరు మండలాల్లో అక్కడక్కడా చిన్నపాటి ఏరుల్లో ఇసుక ఉన్నా శ్లాబ్, ఇతర కట్టుబడి పనులకు పాలేరు ఇసుక నాణ్యతగా ఉంటుందన్న భావన నిర్మాణదారుల్లో ఉంది. దీంతో అవసరమైన వారు పాలేరు ఇసుక కావాలని అడుగుతుంటారు. దాన్ని వైసీపీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. ఆపనిలో అనుభవం ఉండటంతో ఇసుక ఎత్తే మనుషులు, ట్రాక్టర్లు వారివే ఉంటున్నాయి. ఇతరులను అక్కడికి రానివ్వకుండా తమ పరపతితో వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. పాలేరు నుంచి తరలించిన ఇసుకను సింగరాయకొండ, టంగుటూరు, కొండపి మండలాల్లోని గ్రామాల్లో ట్రక్కు రూ.4,000కు పైగా విక్రయిస్తున్నారు. ట్రాక్టర్‌కు ఎత్తేందుకు రూ.1,500, బాడుగ కింద దూరాన్ని బట్టి రూ.1,500 నుంచి 2000 వసూలు చేస్తున్నారు. మధ్యవర్తులు మరో రూ.500 నుంచి రూ.వెయ్యి అదనంగా తీసుకొని విక్రయిస్తున్నారు.

**జరిమానాలు విధించారు.. వసూలు మరిచారు..**

గత వైసీపీ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు పాలేరును గుల్లచేశారు. విచ్చలవిడిగా ఇసుకను తవ్వారు. కొందరు ఏరును ఆనుకొని ఉండే పొలాలను కొనుగోలు చేసి ఈ వ్యవహారాన్ని సాగించారు. అయితే అక్కడక్కడా స్థానికుల ఫిర్యాదుతో మైనింగ్, ఎస్ఈబీ అధికారులు దాడులు చేశారు. ఈ సందర్భంగా జరుగుమల్లి, చతుకుపాడు గ్రామాల్లో అక్రమంగా ఇసుకనున తవ్వుతున్న కొందరు వైసీపీ నాయకులను గుర్తించి రూ.లక్షల్లో జరిమానాలు విధించారు. కానీ వారి నుంచి ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదు. ఆ నాయకులే ఇప్పుడు కూడా ఇసుక దందా కొనసాగిస్తుండటంపై అనేక విమర్శలు వస్తున్నాయి.

**బతిమాలి వెళ్లారు.. తిరిగి తరలిస్తున్నారు**

జరుగుమల్లి మండల తహసీల్దార్ జనార్దన్ గురువారం సాయంత్రం ఐదు ఇసుక ట్రాక్టర్లను ఆపి పోలీసు స్టేషన్‌కు తరలించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. అయితే పట్టుబడ్డవారు తామంతా రూ.10వేల జరిమానా కట్టలేమని, ఇకపై ఇలాంటి పనిచేయబోమని ప్రాథేయపడినట్లు సమాచారం. దీంతో తొలితప్పుగా భావించి ఇకపై ఇసుకను తరిలిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ హెచ్చరించి వారిని పంపించినట్లు తెలిసింది. అయితే శుక్రవారం నుంచి తిరిగి ట్రాక్టర్ల యజమానులు ఇసుక తరలింపును కొనసాగించారు. ప్రధానంగా మండలంలోని అన్ని పాలేరు పరివాహక గ్రామాల నుంచి చిర్రికూరపాడు మీదుగా కె.ఉప్పలపాడు చేరుకుని టంగుటూరు, కొండపి, జరుగుమల్లి మండలాల్లోని గ్రామాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు ఇసుక అక్రమ వ్యాపారంపై దృష్టిసారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 'శభాష్ తెలంగాణ' మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

**ప్రతిఒక్కరూ భాగం కావాలి**

రాజశేఖర్ 1500లకు పైగా మొక్కలు నాటి తన నిబద్ధతకు కట్టుబడి ఉన్నారు. ఈ ఏడాది అతనికి వ్యక్తిగత ఇబ్బందులు తలెత్తినప్పటికీ కూడా తన పనిని కొనసాగించారు. ఈ విషయంలో రాజశేఖర్ కృషిని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే 'ఎక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగం కావాలని ప్రోత్సహిస్తున్నానని" ప్రధాని మోదీ అన్నారు.

ఇదిలాఉండగా భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన రాజశేఖర్ .. సింగరేణి కంపెనీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్నారు. 2020, జులై 1 నుంచి.. 'ఎక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా 'ప్రకృతి హరిత దీక్ష' పేరుతో ప్రతిరోజూ మొక్కలను నాటారు. అంతేకాదు ఈయన మొక్కలను, విత్తనాలను కూడా ఇతరులకు పంపిచేవారు. వివిధ మొక్కలకు చెందిన ఒక కోటీ విత్తనాలను పంపిణీ చేయాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటివరకు విజయవంతంగా 10 లక్షల విత్తనాలను ఇతరులకు అందించారు. ఇటీవలే రాజశేఖర్ చేస్తున్న కృషికి.. ఆయన్ని ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తరం వచ్చింది.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**రాంచీ సెప్టెంబర్ 30, రిపబ్లిక్ న్యూస్ :** జార్?ండ్ లోని సరాయకేలా జిల్లా ఛాందిల్ స్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అవాంతరం కలిగింది. సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో రైల్వే ట్రాక్ బాగా దెబ్బతింది.

దీంతో టాటానగర్ స్టేషన్ నుంచి అన్ని రైళ్ల రాకపోలలను రద్దు చేశారు. హతితాయ ఎక్స్‌ప్రెస్, గోడ్డా ఎక్స్‌ప్రెస్‌లను సైతం రద్దు చేశారు. దీంతో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు టాటా నగర్ స్టేషన్‌లోనే నిలిచిపోయారు.

## మొగిలి ఘాట్‌లో ప్రమాదాల నివారణే ధ్యేయం

**బంగారుపాళ్యం/పలమనేరు, సెప్టెంబరు 30 (రిపబ్లిక్ న్యూస్) :** బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లో ప్రమాదాలను నివారించడమే ధ్యేయంగా ఇంటర్‌సెప్టార్ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చామని ఎస్పీ మణికంఠ తెలిపారు. ఆదివారం చిత్తూరులోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెలలోనే ఘాట్‌లో వరుస ప్రమాదాలు జరిగి 11మంది వరకు మృత్యువాత పడటం బాధాకరమన్నారు. ముఖ్యంగా వాహనాలు పరిమితి కంటే వేగంగా వెళ్లడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించినట్లు తెలిపారు. అందువల్ల ఇకపై ఘాట్‌లో 40 కిలోమీటర్ల కంటే వేగంగా వెళ్లే వాహనాలను ఇంటర్‌సెప్టార్ వాహనంలోని స్పీడ్ గన్ ద్వారా గుర్తించి పోలీసులు జరిమానా విధిస్తారన్నారు. అలాగే ఘాట్‌లో పెట్రోలింగ్ బృందాల నిఘా, ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సాయం అందించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

**జరిమానాలు మొదలు**

బంగారుపాళ్యం సీఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి ఆదివారం నుంచే చర్యలకు ఉపక్రమించారు. అపరిమిత వేగంతో వెళ్లే సుమారు 20 వాహనాలను ఇంటర్‌సెప్టార్ వాహనంలోని స్పీడ్ గన్ సాయంతో గుర్తించారు. ఆయా వాహనదారులకు రూ.10వేల వరకు జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

**ప్రమాదాల విశ్లేషకుడి సందర్శన**

ప్రమాదాల విశ్లేషకుడు బాలాజి ఆదివారం మొగిలి ఘాట్‌ను సందర్శించారు. ప్రమాదాలు జరగడానికి కారణాలను వివిధ శాఖల అధికారుల నుంచి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఘాట్‌లో ప్రమాదాల నియంత్రణకు పది రోజుల్లోపు చర్యలు తీసుకుంటామన్నారు. స్పీడ్ సిగ్నల్ బోర్డులు, రోడ్డుపై రేడియం స్టిక్కర్లు, డివైడర్లపై వాహనాలు ఒకవైపునుంచి మరోవైపు దూసుకు పోకుండా బలమైన ఇనుప కడ్డీలను కనీసం మూడు అడుగుల ఎత్తుమేర ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగి దెబ్బతిన్న రోడ్డుపక్కన మలుపుల్లోని బారికేడ్లను ఎప్పటికప్పుడు బాగు చేయించాలన్నారు. అత్యంత ప్రమాదకర మలుపుల్లో డెడ్లీ ఆక్సిడెంట్ జోన్ అనే హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం సీఐ శ్రీనివాసులు, చిత్తూరు ఎంవీఐ రాజేశ్వరరావు, పలమనేరు ఆర్టీసీ డీఎం టీకే స్వామి పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ అపవిత్రం అయినందుకు వ్యతిరేక నిరసన ర్యాలీ..

**కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారికి జరిగిన అపచారాన్ని ఖండిస్తూ 19 వార్డ్ లో హిందూబంధువుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ... పాల్గొన్న 19వ వార్డ్ ఇంచార్జ్ కోడూరు జగదీష్...**

**నంద్యాల సెప్టెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్) :** తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన కల్తీల గురించి 19 వ వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్ మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ట్రస్ట్ కింద 11329 కేజీ ల బంగారం ఉంది. అది కూడా 2023 లో ఇప్పుడు... అది ఇప్పుడు 13 వేల టన్నులు కూడా అయిండొచ్చు అని అన్నారు సిల్వర్ అయితే లెక్కే లేదు.క్యాష్ అయితే 80 వేల కోట్లు పైనే ఉంది. సంవత్సరానికి వెయ్యి (1000)కోట్ల కంటే ఎక్కువ హుండీ విరాళాలు ఉన్నాయి. టెంపుల్ మైంటెన్స్ కు సంవత్సరానికి 5000 కోట్లు బడ్జెట్ ఉంది. ఇవన్నీ పక్కన పెడితే ఒక్కరోజుకి ముదున్నరా లక్షలు(3.5%ఝుఎ%) లడ్డులు తయారవుతున్నాయి. దాంట్లో ఇ నెయ్యి బదులు ఈ చీప్ ప్రొడెక్ట్స్ వాడి 10కోట్లు సేవ్ చేశారు. ఈ పది(10) కోట్లు సేవ్ చేయడానికా ఆ నెయ్యిని కల్తీ చేసిందని అన్నారు. ఈ వ్యాల్యూషన్ చూసిన తర్వాత నాకు ఇంకొక డౌట్ వచ్చింది ఈ కల్తీ చేసింది లడ్డూలు ఒక్కటే కాకుండా వేరే ఉన్న మిగిలిన ప్రసాదంలో కూడా కల్తీ చేశారా.. పది కోట్లు సేవ్ చేసుకోవడానికి సప్లయర్ని కూడా మార్చేసింది ఈ సైకో ప్రభుత్వం. దీన్ని మీద కూటమి ప్రభుత్వం సిబిఐ ఎంక్వయిరీ చేసింది. నేను అందరికి ఒక్కటే చెప్తున్నా భక్తుల నమ్మకంతో ఎవ్వరు ఆడుకోవద్దు. ఎవరైతే ఈ పని చేశారో వాళ్లకి గ్యారెంటీగా శిక్ష పడుతుంది అది కూడా మన ప్రభుత్వంలోనే జరుగుతుంది.అలాగే ప్రజలకు తెలియాల్సిన ఇంకో విషయం ఏమంటే అక్కడ రోజు జరిగే అన్నదానం చేసే కార్యక్రమంలో కల్తీ మరియు మెయింటినెన్స్ లో కూడా,అలాగే 160 గ్రాములు ఉన్న లడ్డును 90 గ్రాములకు చేసి దానిలో కూడా కల్తీ చేసిన జగన్ రెడ్డి మరియు వైసీపీ ప్రభుత్వాన్ని ఈ మీడియా ముఖంగా నిలదీస్తున్న అని అన్నారు. గవర్నమెంట్ కు ఈ ట్రస్ట్ ని హ్యాండిల్ చేయడమే కాకుండా దాని నుండి ప్రతి సంవత్సరం ప్రతి గవర్నమెంట్ 50 కోట్లు ట్రస్ట్ నుండి తీసుకుంటుంది..అలాంటిది గత ప్రభుత్వాలు




ఎప్పుడు కూడా మోసం లేకుండా కల్తీ కాకుండా చేయలేని ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు ..అలాంటిది గత వైసిపి ప్రభుత్వం మాత్రం కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించడం చాలా దారుణం అని మీడియా ముఖంగా టిడిపి 19 వార్డ్ ఇంచార్జ్ కోడూరు జగదీష్ తెలిపారు..... ఈ కార్యక్రమంలో జనసేనా 19 వార్డ్ ఇంచార్జ్ శ్రీకాంత్ ,విద్యాకమిటి చైర్మన్ నాగార్జున, టిడిపి నాయకులు రామ్ నరసింహ, సుధాకర్ , శ్రీకాంత్, రాఘువ, బీజేపీ నాయకులు కిరణ్ , నాగభూషణం పాల్గొనడం జరిగింది....

## గడివేముల మోడల్ స్కూల్ నందు ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన

**గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సబ్ ఇన్స్పెక్టర్ సిసి.నాగార్జున రెడ్డి**



**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్ ⁼ ెప్టెంబర్ 30:** గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలో గల గడివేముల ఏపి మోడల్ స్కూల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు సోమవారం సబ్ ఇన్స్పెక్టర్ సిసి.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ఈ సృష్టికి మూలం ఒక స్త్రీ కాబట్టి అటువంటి స్త్రీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని, మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే, ఎవరైనా మైనర్లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అను కోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/ 112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమ శిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయో గపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువు కున్న టువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుం దని ఈ అవగాహన కార్యక్రమంలో తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి

**విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 30:** పట్టణంలోని బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుం డా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబం ధిత అధి కారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నడవలేని ఒక వ్యక్తి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "వద్దకు ఫిర్యాదు చేయడానికి రాగా జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్ నుండి బయటకు వచ్చి



ఫిర్యాది యొక్క సమస్యను అడిగి తెలుసుకుని చట్ట పరిధిలో సత్వరమే న్యాయం చేయవల సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్, ఎలీషా వలి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రియతమ్ రెడ్డి, డిస్టిక్ క్రైమ్ రికార్డు బ్యూరో ఇన్స్పెక్టర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఉర్దూ మాధ్యమం తో పాటు తెలుగు మాధ్యమం లో ఉచిత డి. ఎస్. సి. శిక్షణ తరగతులు, ఉచిత మెటీరియల్ అందిస్తాం

**టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల సెప్టెంబర్ 30 ( రిపబ్లిక్ న్యూస్):** జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ తరుపున రాజేశ్వరి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 01/08/2024 నుండి 5/9 /2024 వరకు ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రచురితమైన టేట్ - 2024 ఎస్. జి. టి. తెలుగు ఉచిత మెటీరియల్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల జిల్లా టి. డీ. పి. ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రాజకీయం లో యువకుల కు ఆదర్శంగా నిలుస్తోన్న నంద్యాల జిల్లా టి. డీ. పి ప్రధాన కార్యదర్శి ఎన్. ఎమ్. డీ. ఫిరొజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ కోసం, విద్యా అభివృద్ధి కొరకు, పాఠశాలల బలోపేతం చేసేందుకు, మైనారిటీ విద్యార్థుల కు గుణాత్మకం గా విద్యా అందించటకు ఎల్లప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని తెలుపారు. అలాగే మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా తీర్చడానికి నేను ముందుంటా అని హామీ ఇచ్చారు మన నంద్యాలలో మంత్రి ఉండడం చాలా సంతోషమని నంద్యాలలో ఏ సమస్య వచ్చినా మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేశారు

ఈ సందర్భంగా జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ కొ. ఆర్డినేటర్స్ అంజద్ షరీఫ్, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ గారి ఆదేశాల మేరకు %జ.జు.ణ.వీ% తరుపున 01/08/2024 నుండీ 25/09/2024 వరకు 45 రోజుల పాటు రాజేశ్వరి కోచింగ్ సెంటర్ వారి తొడ్పాతు తొ మొదటి సారిగా తెలుగు మాధ్యమం లో టేట్ శిక్షణ తరగతులు విజయవంతం గా నిర్వహించం జరిగిందన్నారు. మరియు మినిస్టర్ గారి చలువ వల్లే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం తరుపున టేట్. 2024 ఉచిత మెటీరియల్ ఉర్దూ మాధ్యమం తొ పాటు తెలుగు మాధ్యమం లో పంపిన చేయడం, నంద్యాల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ కు నమ్మకం తొ అప్పగించడం, రాజేశ్వరి కోచింగ్ సెంటర్ వారు తొడ్పాతు అందించడం శుభ పరిణామాం అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరు అయిన అయమ్మ, ఉల్మా అధ్యక్షుడు హాఫీజ్ అంజద్ భాష సిద్దీఖి,

మాట్లాడుతూ జొయ ఉర్దూ కొచింగ్, రాజేశ్వరి కోచింగ్ సెంటర్లు సమ్యూక్తం గా తమ బోధన సిబ్బంది చక్కగా ప్రణాళిక ప్రకారం టేట్ - 2024 శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనియం అన్నారు. త్వరలో జరిగే డి. ఎస్. సి శిక్షణా తరగతులు ఉచితంగా నిర్వహించి, ఉచిత మెటీరియల్ పంపిణీ చేయుట కు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ గారిని కోరారు..




ఈ సందర్భంగా రాజేశ్వరి కోచింగ్ సెంటర్ డైరెక్టర్స్ గంగాధర్ ?రమేష్ మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించటకు తమను అవకాశం ఇచ్చిన జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ వారిని కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు మైనారిటీ విద్యార్థులకు కాంపెటెటీవ్ పరీక్షల కు ఉచిత శిక్షణ తరగతులు నిర్వాహణ కు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

త్వరలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా ఉర్దూ, తెలుగు మాధ్యమం ల్లో శిక్షణ తరగతులు నిర్వహించటకు, ఉచిత డి. ఎస్. సి మెటీరియల్ పంపిణీ చేయుట కు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తదనంతరం జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ తరుపున రాజేశ్వరి కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన 32 విద్యార్థుల కు ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.

తదనంతరం రాజేశ్వరి కోచింగ్ సెంటర్ తరుపున ఎన్. ఎమ్. డీ. ఫెరొజ్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి కోచింగ్ బోధన సిబ్బంది, శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ స్సంకల్ప్ లో ఘనంగా జరిగిన పసుపు వర్ణపు దినోత్సవము

**నంద్యాల సెప్టెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బాలాజి కాంప్లెక్స్ నందుగల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు యెల్లో డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీసంకల్ప్ పాఠశాల అధినేత సుధాకర్ , ప్రిన్సిపల్ గారు,ఉపాధ్యాయులు, ప్రీ ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్నారు. సుధాకర్ మాట్లాడుతూ పసుపు రంగు శాంతికి, శ్రేయస్సుకి, సంతోషానికి సూచకం అని , పసుపును శుభ సూచకంగా భావిస్తామని తెలిపారు , పసుపు వర్ణంలో ఉన్న వివిధ రకాల పండ్లు, దుస్తులు, వస్తువులతో ప్రాంగణం అంతా పసుపు రంగు శోభితం



తో కనువిందు చేసింధి , చిన్నారులకు రంగుల యొక్క ప్రాధాన్యతను, గుర్తింపును, దాని విశిష్టతను తెలియచేసారు.

ఆ రంగుల్లో ఉన్న ఫలహారాలను విద్యార్థులు ఆరగించారు. ఈ కార్యక్రమం ఎంతో ఆనందంగా ముగిసినధి. ఈ కార్యక్రమ్యాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ యాజమాన్యం వారు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు .

## ఆఖరి రోజు గ్రామాలకు భారీగా మద్యం తరలింపు

**వైన్ షాపు సిబ్బంది ముందుచూపుతో బెల్టుసాపులకు ఏకంగా మద్యం సరఫరా**

**పాణ్యం ( రిపబ్లిక్ న్యూస్)** సెప్టెంబర్ నెల చివరి రోజున ప్రభుత్వ మద్యం దుకాణాలలో మందు లైసెన్సు రద్దవుతుండడంతో వచ్చిన స్టాకును వైన్ షాప్ సిబ్బంది బ్లాక్ లో గ్రామాలకు వందల సంఖ్యలో మందు బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్నారు. సోమవారం నెల చివరి రోజున పాణ్యం మండలంలోని వివిధ గ్రామాలకు రూ 150 రూపాయల బాటిల్లు 20 రూపాయలు అదనంగా వసూలు చేసుకుని కేసులు కేసులు బ్లాక్లో తరలిస్తున్నారు. వైన్ షాప్ ముందు నిలబడ్డ మందుబాబులకు మాత్రం 150 రూపాయలు లేవని ఫుల్ బాటిల్ మాత్రమే ఉన్నాయని 200 కు పైగానే మద్యం ఉన్నట్లు చెబుతూ వాళ్ళని నిలువెత్తనముంచుతున్నారు. ఇంత జరుగుతున్న కూడా ఎక్సైజ్ శాఖ సిబ్బంది వారి మామూలు వాళ్లకు వస్తున్నాడంతో నోరు మెదపకుండా తమ వాటాలు కూడా వాళ్లే వసూలు చేస్తారని వారిని విచ్చలవిడిగా మద్యం అక్రమంగా అమ్మమని చెప్పి కళ్ళు మూసుకున్నారు. అక్టోబర్ 1 నుండి కొత్త మద్యం పాలసీ రానున్నందున రేపు మద్యం వస్తుందో రాదోనని అందులో అమావాస్య ఉండడంతో మందుబాబులు తమ పితృదేవతలకు మందు దొరుకుతుందో లేదో అని ఆందోళన చెందుతూ బ్లాక్లో 200 నుండి 250 వరకు కొనడానికి సిద్ధమవుతున్నారు. మండల కేంద్రానికి చుట్టూ పరిసరాల్లో ఉన్న పల్లెలకు మద్యం షాపులో వెనకవైపు నుండి సిబ్బంది మూటలు గట్టి వాటిని మందుబాబులు ముందే తీసుకొని వెళ్తున్న నోరు మెదపలేని పరిస్థితి మందుబాబులకు ఎదురవుతోంది. ఇప్పటికైనా ఈ అరాచకాన్ని ,అక్రమాలను మందు సొమ్ముతో మీసాలు తిప్పుతున్న వైన్ షాప్ సిబ్బంది, అధికారులకు కళ్లెం వేసేది ఎవరని మందుబాబులు ప్రశ్నిస్తున్నారు.

## నంద్యాలలో దారుణ హత్య

**నంద్యాల క్రైమ్ సెప్టెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 8 వార్డులోని సంచిపట్టల వీధిలో దారుణ హత్య జరిగినది. మనోహర్ అనే యువకుడి పై దుర్గాప్రసాద్ అనే వ్యక్తి కత్తితో దాడి చేయడంతో అక్కడికక్కడే మరణించాడు. అనంతరం నిందితుడు దుర్గాప్రసాద్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల జి జి హెచ్ కు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు అందుకు వివాహేతర సంబంధమే కారణమా ? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## దేవాలయాలను ధార్మిక సంఘాలకు అప్పగించాలి : విశ్వ హిందూ పరిషత్

**నంద్యాల సెప్టెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్):** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని , హిందూ దేవాలయాలను ధార్మిక సంఘాలకు అప్పజెప్పాలని , అన్యమత ఉద్యోగస్తులను దేవాలయ విధుల నుండి తొలగించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ అన్ని ధార్మిక , వ్యాపార , కుల సంఘాలను కలుపుతూ సోమవారం ఉదయం భారీనిరసన ర్యాలీ చేపట్టినది.



ఈ నిరసన ర్యాలీ లో పట్టణంలోని పలు కుల సంఘాల నాయకులు బోయ పులి కొండన్న , గిద్దలూరు మధు సాయి , విజయ చంద్రుడు , గంజి వెంకటేశ్వర్లు మరియు ధార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్ర మౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్త నిరసన ఉద్యమంలో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమాన్ని లక్ష్య సాధన దిశగా తీసుకెళ్లే వరకు విశ్రమించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలి.. సత్యనారాయణ హెగ్డే.

**పాఠశాలకు ఇన్వర్టర్ బహుకరించిన పూర్వ విద్యార్థులు.**

**వెలుగోడు సెప్టెంబర్ 30 రిపబ్లిక్ న్యూస్** పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ హెగ్డే అన్నారు.1996-97 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలకు ఇన్వర్టర్, బ్యాటరీలను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు , సీనియర్ ఉపాధ్యాయులు రవిశంకర్ రావు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని ఇన్వర్టర్ బ్యాటరీలను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ ఖాదర్ బాష పూర్వ విద్యార్థులు గోపాల్,ఇంతియాజ్, శ్రీకాంత్,వాహిద్,ప్రభాకర్,సురేంద్ర, ఫయాజ్, ముక్రంజ, సలీం ఖాన్,ఇబ్రహీం, అలీ హసన్,రమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో మూడు నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు..

**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో మూడు నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఒకటి, సెయింట్ ఆన్స్ స్కూల్ లో 2 చొప్పున నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు.



## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

**ప్రతి సమస్యను క్షుణ్ణంగా చదివి అర్థవంతమైన ఎండార్స్మెంట్ ఇవ్వండి.**

**పిజిఆర్ఎస్ కు 307 వినతులు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 30, రిపబ్లిక్ న్యూస్ ::** ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా వినతులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి అర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి అధికారి శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారంపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. తాను ఇటీవల పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల పరిష్కారం పై ఆడిట్ నిర్వహించానని కొన్నింటిని పరిశీలిస్తే 10 శాఖలు పొంతనలేని సమాధానంతో ఎండార్స్మెంట్ ఇచ్చారని చదివి వినిపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎండార్స్ ఇచ్చిన విషయం ఫిర్యాదుదారునికి ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఫిర్యాదుదారుడి సమస్యకు సంబంధించి సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వడంలో ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆమె ప్రశ్నించారు. సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వని ప్రతి దరఖాస్తును రీఓపెన్ చేయిస్తామన్నారు. ఫిర్యాదుదారుని అర్జీ మీ శాఖది కాకపోతే సంబంధిత శాఖకు తక్షణమే ఫార్వర్డ్ చేయాలని ఆమె ఆదేశించారు. అర్జీలను ఎటువంటి పరిస్థితిలలో తిరస్కరించకుండా తెలుగులో అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో నాలుగైదు వాక్యాలు స్పష్టంగా వ్రాసి పంపాలన్నారు. పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు. నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన మునిసిపాలిటీ పారిశుధ్య సిబ్బందిని తొలగించి వారి స్థానంలో కొత్త వారిని తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ తెలుపుతున్నారని, ఉద్యోగం మీదనే ఆధారపడి జీవించే తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. మిడ్తూరు మండలం సుంకేసుల గ్రామ కాపురస్తురాలు గోపాలం సంజమ్మ తన పొలం ఆర్ఓఆర్ కేసు లో తనకే చెందినప్పటికీ ఇంకా తన పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదని, ఆన్లైన్లో తన పేరు నమోదు చేయడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. బండి ఆత్మకూరు మండల వాస్తవ్యుడు షేక్ సమీర్ తనకు 3 సెంట్ల స్థలం ఉన్నదనీ... పక్కనవున్న స్థలంలో కొలతలు వేయకుండా ఇంటి నిర్మాణం చేపట్టడం వల్ల తనకు పావు సెంటు తక్కువగా వచ్చిందని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 307 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# స్వర్ణాంధ్ర విజన్ 2047 విద్యార్థినీల ప్రతిభ

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న ఈర్నపాడు హైస్కూల్ విద్యార్థినీలు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 30,( రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డిబేట్ కామిటిషన్ నిర్వహించారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో మండల పరిధిలోని ఈర్నపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఎస్. ప్రత్యూష,వి.కావేరి అనే విద్యార్థినీలు డిబేట్లో సత్తా చాటి జిల్లా స్థాయిలో ప్రథమ విజేతలుగా నిలిచారు.దీంతో సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియ చేతుల మీదుగా ఆ ఇద్దరి విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ఇద్దరు విద్యార్థినీలను అభినందించారు.కాగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థినీలను మండల విద్యాశాఖ అధికారులు యశోద,మోహన్ రెడ్డిలతో పాటు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. కాగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినిలు జిల్లా స్థాయిలో సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలచడం సంతోషకరమని విద్యాశాఖ అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




# పింఛన్ల పంపిణీపై జాగ్రత్తలు తీసుకోండి.

### ఉపాధ్యాయ అర్హత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 30, రిపబ్లిక్ న్యూస్ ::** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పింఛన్ల పంపిణీపై అత్యంత జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పింఛన్ దారులందరికీ మంగళవారం సాయంత్రం లోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, ఉపాధ్యాయ అర్హత పరీక్ష, స్వర్ణాంధ్ర 2047, ఫ్రీ హెూల్డ్ భూముల పరిశీలన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2.18 లక్షల మందికి 92 కోట్ల రూపాయల పంపిణీ చేయాల్సి ఉందని ఇందుకు సంబంధించి నగదును డ్రా చేసుకొని మంగళవారం ఉదయం 6 గంటల నుండే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సాధ్యమైనంతవరకు అదేరోజు సాయంత్రంలోగా 100 శాతం పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగదు బట్వాడా, పంపిణీ విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎలాంటి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకూడదన్నారు. పెన్షన్ పంపిణీ సంబంధించి లబ్ధిదారులు మరణించినా, వలసలు వెళ్లినా సంబంధిత లబ్ధిదారుల మొత్తాలను గత మూడు నెలల నుంచి తిరిగి జమ చేయలేదని ఇందుకు సంబంధించిన ఫైల్ ను తనకు పంపవలసిందిగా డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 8,800 మంది ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో ఈనెల 3 నుండి 21 వరకు జరిగే ఆన్లైన్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొని విజయవంతం చేయాలని ఆర్డిఓ, డిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలో నిర్వహించే టెట్ ఆన్లైన్ పరీక్షలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య, మంచినీరు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు చాల రొజుల నుండి ఉపాధ్యాయ అర్హత పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు రూపకల్పనకు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజల అభిప్రాయాల సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరిచేత చేయించాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలకు ర్యాంకింగ్ ఇస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాను చెత్త రహిత జిల్లాగా మార్చేందుకు పంచాయతీ, మున్సిపల్ సంబంధిత శాఖలు పారిశుద్ధ సిబ్బందితో చిత్తశుద్ధితో పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను పర్యటించే ప్రదేశాలలో రోడ్లకు ఇరువైపులా చెత్త కనపడరాదన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేస్తున్న కార్యక్రమాలు ఫోటోలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యచరణ ఉండాలని ఆమె అధికారులను సూచించారు. పెండింగ్ లో ఉన్న ఓటర్ల జాబితా సవరణను వెంటనే పూర్తి చేయాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లాలో 29 వేల ఎకరాలకు సంబంధించి ఫ్రీ హెూల్డ్ భూముల పరిశీలన ప్రారంభించామని.... ఎక్కడైతే రిజిస్ట్రేషన్ జరిగిందో సంబంధిత భూములను రీ వెరిఫై చేసి సంబంధిత నివేదికలను సమర్పించాలని జాయింట్ కలెక్టర్ మండల తాసిల్దారులను ఆదేశించారు. మండలంలో భూములను క్రయ విక్రయాలు జరిపినా, మైగ్రేట్ చేసినా సంబంధిత భూములన్నింటినీ పరిశీలించాలన్నారు. భూములకు సంబంధించిన ప్రతి లావాదేవీలు క్లియర్ గా ఉండాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో సంకల్ప విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల సెప్టెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్):** 68వ రాష్ట్రస్థాయి అండర్ 14కు ఎంపికైన శ్రీ సంకల్ప్ విద్యార్థులు నంద్యాల పట్టణంలోని బాలాజి కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి కర్నూలు జట్టుకు అండర్ 14 విభాగానికి సంబంధించి షేక్ మహమ్మద్ ఖాజా ఫరీద్ 9వ తరగతి విద్యార్థి 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ కర్నూలు జట్టుకు ఎంపికయ్యాడు .మరొక విద్యార్థిని జీవన శ్రీ ఫెన్సింగ్ విభాగంలో అండర్ 14 68వ రాష్ట్రస్థాయి పోటీలకు నంద్యాల జిల్లాలో జరగబోయే టోర్నమెంట్ ఎంపిక కావడం జరిగింది.ఈ విద్యార్థులు సాధించిన ప్రతిభను గుర్తించి పాఠశాల ఛైర్మన్ సుధాకర్ , ప్రిన్సిపల్ ,ఫిజికల్ డైరెక్టర్ వారిని అభినందించారు.మరింత కృషితో పట్టుదలతో ఇంకా జాతీయ స్థాయి గుర్తింపు పొందాలని ప్రశంసించారు.

## ఒకే రోజు నాలుగు బైకులు రికవరీ

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** ఒకేరోజు నాలుగు బైకులను నంద్యాల టూ టౌన్ పోలీసులు సోమవారం రికవరీ చేశారు. వాహనాల తనిఖీల్లో పట్టుబడిన దొంగతనాల గురైన వాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజుల క్రితం దొంగతనం చేసిన బైక్ ను దుండగుడు వదిలిపెట్టి వెళ్లారు. పోలీసులు ఎన్ని సూచనలు చేసిన వాహన యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదే అదునుగా బైక్ లను దొంగలు చోరీ చేస్తున్నారు.






# హైడ్రా కంటే దూకుడుగా వ్యవసాయ శాఖ

వై.వి మురళీ కృష్ణ ఆధ్వర్యంలో డోన్ ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి, నంద్యాల ఏడిఏ రాజశేఖర్ లతోపాటు బండి ఆత్మకూరు ఏవో స్వాతి, ఆయా మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులతో కలిసి వారు దుర్గ భవాని ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నంద్యాల 4.78 క్వింటాళ్లు,రూ 4.90 లక్షలు సంత జూటూరులో రూ 6.05 లక్షలు విలువగల ఫర్టిలైజర్ కు సంబంధించిన సరైన రికార్డులు లేనందువల్ల ప్రస్తుతానికి ఆ ఫర్టిలైజర్ను సీజ్ చేసి కొద్దిరోజులపాటు వాటి అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. అలాగే సంత జూటూరులోని తిరుమల ఆగ్రో ఏజెన్సీలో రూ 1.79 లక్షల విలువ గల ఫర్టిలైజర్ అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. కాగా అనుమతి లేని,నిషేధిత మందులు, రైతులకు ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏలు దుకాణం దారులను హెచ్చరించారు.ఈ తనిఖీలలో వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు ఇబ్బందులు కలిగిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం - జిల్లా వ్యవసాయ అధికారి వై.వి మురళీకృష్ణ .**

కంపెనీ ప్రతినిధులు హెూల్సేల్ దుకాణం రిటైలర్ దుకాణం దారులు రైతులకు ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్ క్షేత్రస్థాయిలో నిలువలు సమానంగా ఉండాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు పురుగు మందులకు రసీదులు వేసి ఇవ్వాలని హెచ్చరించారు. కాగా డీలర్లు ఎఫ్ సి ఓ 1985 కి అనుగుణంగా మాత్రమే వ్యాపారం చేసుకోవాలని వారు ఆదేశాలు జారీ చేశారు.

**రైతులకు ఇబ్బందులు కలిగించే దుకాణం దారులపై చర్యలు తీసుకోవాలని వినతి.**

రైతులు అడిగిన ఎరువులు ఇవ్వకుండా వారికి అమ్ముడు పోని ఎరువులు అంటగడుతున్న ఫర్టిలైజర్ అండ్ ఫస్ట్ సైడ్స్ దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పలు మండలాలకు చెందిన రైతులు సిపిఎం నాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు.సోమవారం నంద్యాలలో జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఎం నాయకులతో కలిసి పలు మండలాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ రాజకుమారి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్నపంట రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలి

### మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధర 3300 కు రైతులకు ఇవ్వాలి. సిపిఐ

**నంద్యాల రూరల్ , 30 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్ ::** జిల్లా లో మొక్క జొన్నపంట రైతులకు 3300 గిట్టుబాటు ధర కల్పించాలని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలనీ కోరుతూ సిపిఐ- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ప్రజా సమస్యల పరిస్కార వేదికలో కలెక్టర్ రాజకుమారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాల కృష్ణ, గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాద్, సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహులు, సిపిఐ సినియర్ నాయకులు సంజీవులు, సిపిఐ నాయకులు పాములేటి, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో నందికొట్కూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఆత్మకూరు, పాణ్యం నియోజవర్గాలలోని మండలాలలో సుమారు 20 వేల హెక్టార్ల లో మొక్కజొన్న పంటను రైతులు పండించారని

పంటలు చేతి కొచ్చే సమయంలో అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోవడం వల్ల

ప్రభుత్వము మార్క్ ఫెడ్ ద్వారా రైతు కేంద్రాలలో మొక్కజొన్న పంటను కొనుగోలు




క్వింటాలు 3200 రూపాయలు అందించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని

దళారీ వ్యవస్థను వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టి

పంట నష్టపోయిన రైతులకు

ఎకరాకు 40.000 రూపాయలు ఇచ్చి

వ్యవసాయ అధికారుల బృందం పర్యవేక్షణలో గ్రామ మండల స్థాయిలో రైతుల పంట భూములను పరిశీలన చేసి నష్టపోయిన రైతులను గుర్తించి నష్టం పరిహారం అందించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## స్వర్ణాంధ్ర 2047 క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 30, రిపబ్లిక్ న్యూస్** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ పై పాఠశాల విద్యార్థుల ఉపన్యాస భావాలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్వర్ణాంధ్ర 2047 క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్, జెసి లు జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర 2047 దార్శనిక పత్ర రూపకల్పనపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించామన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలలో వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ పై వ్యక్తపరచిన ఉపన్యాస భావాలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రణాళికలో వివిధ వివిధ అభివృద్ధి అంశాలను జోడిస్తూ ప్రసంగించిన తీరు అందరిని ఆకట్టుకుందన్నారు. పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేసారు.




printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com